ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

కలెక్టర్ వల్లూరు క్రాంతి

పల్సనూర్‌లో ధాన్యం తేమశాతం పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

హత్నూర, నవంబర్ 13: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం మండలంలోని పల్సనూర్, చందాపూర్ గ్రామాల్లో డీఆర్డీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం దళారులకు విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యం నాణ్యతతో ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలుచేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో నమోదుచేయాలని సిబ్బందికి సూచించారు. కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.

ప్రజలు సర్వేకు సహకరించాలి

ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. బుధవారం పల్సనూర్, చందాపూర్ గ్రామాల్లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సర్వే నమోదు వివరాలు గోప్యంగా ఉంటాయని, ప్రజలు ఆందోళన చెందొద్దన్నారు. సర్వే రికార్డులు స్ట్రాంగ్ రూములో భద్రపరుస్తున్నట్లు ఎన్యూమరేటర్లు ప్రజలకు వివరించాలన్నారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో స్వప్న, తహసీల్దార్ ఫర్హీన్‌షేక్, ఎంపీడీవో శంకర్, ఎంపీవో యూసుఫ్, ఏపీఎం దేవేందర్, ఏపీవో ప్రవీన్, ఏవో శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

వేతనాలు చెల్లించాలని కార్మికుల నిరసన

కోహీర్, నవంబర్ 13: నాలుగు నెలల నుంచి తమకు వేతనాలు చెల్లించడం లేదని పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. బుధవారం కోహీర్ పంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికులు విధులు బహిష్కరించి పంచాయతీ కార్యాలయ ఆవరణలో బైఠాయించారు. తమకు చెల్లించాల్సిన నాలుగు నెలల వేతనాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, స్థానిక పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా వేతనాలు రాకుంటే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. వేతనాలు చెల్లించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి అండగా నిలుద్దాం

- బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి
- పారిశుధ్య కార్మికుడి మృతిపై ప్రత్యేక సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి

బొల్లారం, నవంబర్ 13: రెండు రోజుల క్రితం విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన పారిశుధ్య కార్మికుడు నర సింహ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సభ ప్రారంభంలోనే పారిశుధ్య కార్మికుడి మృతికి సంతాపంగా కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాలు నివాళులు తెలుపుతూ మౌనం పాటించారు. ఉన్నతాధికారుల సూచన మేరకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతోపాటు డబుల్ బెడ్రూం అందించేలా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన కాపీలను కలెక్టర్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలకు అందిస్తామన్నారు. అహర్నిశలు శ్రమించే కార్మికుల భద్రతకు పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి, కమిషనర్ మంగతాయారు, మేనేజర్లు మల్లికార్జున్, నిర్మలారెడ్డి, ఆర్వో నర్సింలు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంస్కృతిక రాయబారిగా గీతం విద్యార్థిని



ఎన్‌సీసీ అండర్ ఆఫీసర్ మహితను అభినందిస్తున్న గీతం ప్రతినిధులు

పటాన్‌చెరు, నవంబర్ 13: నేపాల్‌లో నిర్వహించిన ఎన్‌సీసీ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌లో సీనియర్ అండర్ ఆఫీసర్ మహిత కొండూరి తెలుగు రాష్ట్రాల నుంచి దేశానికి ప్రాతినిధ్యం వహించారు. బుధవారం గీతం హైదరాబాద్ ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఆఫీసర్ అజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్‌లో అక్టోబర్ 21నుంచి 29 వరకు నిర్వహించిన ఎన్‌సీసీ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ (వైఈపీ)లో సీనియర్ అండర్ ఆఫీసర్ మహిత కొండూరు పాల్గొని గీతం కీర్తిని విదేశాల్లో రెపరెపలాడించారన్నారు. నేపాల్‌లో సాహసోపేతమైన జంగిల్ సఫారీలో కూడా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆమె అంకితభావం, ప్రతిభావంతమైన ప్రదర్శనను గుర్తించిన నేపాల్‌లోని ఎన్‌సీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ సురేశ్‌కుమార్ కర్కి ప్రశంసాపత్రం అందజేశారని తెలిపారు. భారతదేశ సాంస్కృతిక రాయబారిగా మహిత సాధించిన విజయాలను హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, క్రీడలు, ఎన్‌సీసీ డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్ ఆమెను ప్రశంసించారు.

ఆలయాల నిర్మాణానికి విరాళం

బొంతపల్లిలో విరాళం అందజేస్తున్న బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబర్ 13: ఆలయాల నిర్మాణానికి బీఆర్ఎస్ యువ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి విరాళం అందజేశారు. బుధవారం మండలంలోని బొంతపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ, దుర్గమ్మతల్లి ఆలయాల నిర్మాణాల కోసం గుమ్మడిదల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర యువ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి రూ.1,01,116 ఆలయకమిటీ అధ్యక్షుడు కావలి శంకర్‌యాదవ్, మాజీ సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్ రెడ్డిలకు అందజేశారు. నల్లవల్లి గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మతల్లి మందిరానికి రూ.10,116 విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సాయం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణి, వాసుదేవారెడ్డి, నల్తూరు యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నేతలు

హరీశ్‌రావుకు పెండ్లి పత్రికను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జిన్నారం, నవంబర్ 13: మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ గడ్డపోతారం గ్రామ నాయకుడు బశెట్టి వేణుగోపాల్ కొడుకు పెండ్లి పత్రికను హరీశ్‌రావుకు అందజేసి వివాహానికి ఆహ్వానించారు. హరీశ్‌రావును కలిసిన వారిలో మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, ప్రదీప్‌రాజ్ ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

అయ్యప్ప పడి పూజలో మఠం భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు

పుల్కల్, నవంబర్ 13: మండల పరిధిలోని గొంగ్లూరు గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన అశోక్ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి స్వామి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా భక్తులు మెట్ల పూజను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి పాటలు పాడారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామ్‌చంద్రారెడ్డి, శివ్వంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బ్రహ్మనందరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నగేశ్, మల్లికార్జున్, వీర్‌శెట్టి, నర్సింహారెడ్డి, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

బొల్లారంలో..

బొల్లారం, నవంబర్ 13: బొల్లారం మున్సిపాలిటీ అయ్యప్ప స్వామి దీక్షలతో మార్మోగుతున్నది. స్థానిక బాలాజీ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్థానికులు అంజి గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప నామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణంతోపాటు బాలాజీనగర్ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న స్వాములు అల్పాహారం స్వీకరించారు. పడి పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధించాలి

జిన్నారం, నవంబర్ 13: ఊట్ల గ్రామంలోని అయ్యప్ప స్వాములు భక్తి మార్గాన్ని అనుసరిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ముందుకొచ్చారు. 41 రోజులపాటు చేపట్టే మండల దీక్షలో మధ్యాహ్నం భిక్ష, రాత్రి అల్పాహారానికి ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించకూడదని నిర్ణయించుకున్నారు. వాటి స్థానంలో స్టీల్ గిన్నెలు, గ్లాసులు ఎవరికి వారు కొనుగోలు చేసుకొని వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వినియోగంచడం వల్ల పర్యావరణానికి హాని కలగడంతోపాటు ఆలయ ఆవరణ కూడా అపరిశుభ్రంగా మారుతున్నదని గుర్తించి స్టీల్ గిన్నెలు, గ్లాసుల వినియోగానికి ముందుకొచ్చినట్లు అయ్యప్ప స్వాములు తెలిపారు. ప్రతి రోజూ వినియోగిస్తూ ఎవరి గిన్నెలు, గ్లాసులు వారే శుభ్రం చేసుకొని భద్రపరుచుకుటున్నట్లు చెప్పారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కోహీర్‌లో సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

కోహీర్, నవంబర్ 13: కోహీర్ పట్టణంలోని డీసీసీబీ సమీపంలోని ప్రధాన రహదారిని సీసీ రోడ్డుగా మారుస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్డుతోపాటు ఇరువైపులా మురుగు కాల్వలను నిర్మించాలని రూ.22 లక్షలను మంజూరు చేసింది. ఏడాది క్రితం ఇరువైపులా కాల్వలను నిర్మించారు. బుధవారం సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు, సిబ్బంది యంత్రాల సహాయంతో పనులను ప్రారంభించారు.

పైవేట్ దవాఖానల్లో ఆకస్మిక తనిఖీలు

పైవేట్ దవాఖాను తనిఖీ చేస్తున్న ఏడీ డాక్టర్ పుష్పవాణి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 13: స్టేట్ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పుష్పవాణి బుధవారం సంగారెడ్డిలోని పలు పైవేట్ దవాఖానలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలో ధరణి, స్టార్, కీర్తి దవాఖానలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. వివిధ శాఖల అనుమతి పత్రాలను పరిశీలించారు. వారు అందిస్తున్న చికిత్స, సేవలపై ఆరా తీశారు. ఆయా దవాఖానలు వసూలు చేస్తున్న రుసుము, వాటికి సంబంధించిన బిల్లులు, కేస్ షీట్లను పరిశీలించి, దవాఖానలో ప్రదర్శించిన ధరల పట్టికతో పోల్చి చూశారు. దవాఖానలో బయో సేఫ్టీ విధానం, బయో మెడికల్ వేస్ట్ డిస్పోజబుల్, సిబ్బంది వివరాల సర్టిఫికెట్లను పరిశీలించారు. ఆయా రికార్డుల జిరాక్స్‌లు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా రికార్డుల నివేదికను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వేల్ఫేర్‌కు అందజేస్తామని తెలిపారు. ఎలాంటి లోపాలున్నా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి, సిబ్బంది ప్రసాద్, రవి, కమిటీ సభ్యులు సునీల్‌రాజ్, రమాదేవి, అనిల్‌కుమార్, వెంకట్‌రాం రెడ్డి, నిరంజన్ రెడ్డి ఉన్నారు.

సగరులు రాజకీయాల్లో రాణించాలి

విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న సగర సంఘం నాయకులు

చౌటకూర్, నవంబర్ 13: సగరులు రాజకీయాల్లో రాణించి, ఆర్థికంగా ఎదగాలని సగరుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని ఉప్పరిగూడెంలో బుధవారం నిర్వహించిన సగరుల సమావేశానికి హాజరై మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులు బరిలో నిలిచి ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేలో సగరులు పాల్గొనాలన్నారు. అనంతరం సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మర్క సురేశ్-నవీన దంపతులు విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మండల శివకుమార్, నాయకులు మల్లేశం పాల్గొన్నారు.

ఎంఈవోలకు వాహనం కేటాయించాలి

రామచంద్రాపురం, నవంబర్ 13: మండల విద్యాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వాహన సౌకర్యాన్ని కల్పించాలని ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌రాథోడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ఎంఈవోలు మండల విద్యాధికారిగా, పర్యవేక్షణ బాధ్యతలు, నోడల్ అధికారిగా, గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా అనేక బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవోలు, తహసీల్దార్‌లకు ప్రభుత్వం ఏవిధంగానైతే ప్రభుత్వ వాహన సౌకర్యం ఇతర అలవెన్స్‌లు కల్పిస్తుందో అదే విధంగా ఎంఈవోలకు కూడా ప్రభుత్వం కల్పించాలని కోరారు. 2023 నుంచి రావాల్సిన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

తప్పులు లేకుండా సర్వే చేయాలి

రుద్రారంలో సర్వే తీరును పరిశీలిస్తున్న ఎంపీడీవో యాదగిరి

పటాన్‌చెరు, నవంబర్ 13: సమగ్ర కుటుంబ సర్వేను పటాన్‌చెరు ఎంపీడీవో యాదగిరి పరిశీలించారు. బుధవారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని వడ్డెర కాలనీలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీవో హరిశంకర్‌గౌడ్‌తో కలసి పరిశీలించారు. ఇంటింటికీ తిరిగి వివరాలు రాసుకుంటున్న సిబ్బంది రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. పటాన్‌చెరు మండలంలోని అన్ని గ్రామాల్లో కుటుంబ సర్వే జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజ్‌కుమార్ ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

ముత్తమ్మ(ఫైల్)

జహీరాబాద్, నవంబర్ 13: మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తున్న ఓ మహిళ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. హద్నూర్ ఎస్ఐ చల్ల రాజశేఖర్ కథనం ప్రకారం.. మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన బేగరి ముత్తమ్మ(35)కు మతిస్థిమితం సక్రమంగా లేకపోవడంతో అన్నదమ్ముల్ల దవాఖానకు తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. అయినా పరిస్థితి అలాగే ఉండడంతో బుధవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి గ్రామ సమీపంలోని సంగమేశ్వర్ రెడ్డి పొలంలోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు కాగా ఒకరికి వివాహం జరిగింది. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలి

జహీరాబాద్, నవంబర్ 13: జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ బిల్లులను వెంటనే చెల్లించాలని, పీఎఫ్ విత్‌డ్రాలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు కామయ్య, యశోదమ్మ, మోహన్, చంటీ, కాంతమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నారాయణఖేడ్: సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 13: మండలంలోని చల్లగిద్దతండా, పోతన్‌పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లగిద్దతండాకు చెందిన సునీతాబాయికి రూ.25,500, పోతన్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి రుకుంబాయికి రూ.19,000 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్, మాజీ ఎంపీటీసీ నారాయణ, నాయకులు సర్దార్‌నాయక్, విజయ్‌కుమార్, పోచయ్య, పాల్గొన్నారు.

కల్హేర్‌లో..

కల్హేర్, నవంబర్ 13: మండల కేంద్రమైన కల్హేర్ గ్రామానికి చెందిన అల్లం అశోక్‌కు మంజూరైన రూ.18 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం ఖానాపూర్(కే)లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, కల్హేర్ మాజీ ఎంపీటీసీ సంగప్ప, మాజీ ఉప సర్పంచ్ సాయిలు, చంద్రయ్య, శంకర్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మునిపల్లి, నవంబర్ 13: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మునిపల్లిలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మండలంలోని లోనికలన్ గ్రామానికి చెందిన టి.మల్లేశానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లగౌడ్, నరేశ్, తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలి



కలెక్టర్ క్రాంతికి పుష్పగుచ్ఛం ఇస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

రాయికోడ్, నవంబర్ 13: జిల్లాలోని గ్రంథాయాల అభివృద్ధికి పాటుపడాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య కలెక్టర్‌ను కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరి క్రాంతిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని రాయికోడ్, నారాయణఖేడ్‌లకు రూ.50 లక్షలు, జోగిపేటకు రూ.60 లక్షలతో ప్రతిపాధనలు ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకుల పోటీ పరీక్షల కోసం అన్నిరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. గురువారం నుంచి నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనాలని కలెక్టర్‌ను కోరారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

తడ్కల్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కంగ్టి, నవంబర్ 13: పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీసీఐ అధికారులు పూర్ణ రాయపాటి, వీర్‌శెట్టి కోరారు. బుధవారం మండలంలోని తడ్కల్‌లోని ఉమాసంగమేశ్వర జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది శాతం తేమ ఉన్న పత్తిని రూ.7,561 కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ తీసుకురావాలని సూచించారు. వారంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులపై ఆరా

తూకం వేస్తున్న ఆర్డీవో అశోక్ చక్రవర్తి

కల్హేర్, నవంబర్ 13: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని నారాయణఖేడ్ డివిజన్ ఆర్డీవో అశోక చక్రవర్తి రైతులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం మండల పరిధిలోని మీర్ ఖాన్‌పేట్, ఇందిరానగర్, మార్డి, కల్హేర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యాం కొనుగోలును వేగవంతం చేయాలని, తూకం చేసిన బస్తాలను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివ శ్రీనివాస్, ఆర్ఐ మల్లేషం, ఐకేపీ ఎంపీఎం సాయిలు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కోహీర్, నవంబర్ 13: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంఈవో జాకీర్‌హుస్సేన్ భోజన నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మండలంలోని దిగ్వాల్ బాలికల, బాలుర ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు పరిశీలించాలని సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. హెచ్‌ఎం సురేందర్ ఉన్నారు.

సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి

జహీరాబాద్, నవంబర్ 13: సస్యరక్షణ చర్యలతో కంది పంటలో అధిక దిగుబడిని సాధించవచ్చని జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం యాజమాన్యం విభాగం శాస్త్రవేత్త రమేశ్ అన్నారు. బుధవారం మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌తండా, న్యాల్‌కల్ మండలంలోని మామిడ్గి, శంశోల్లాపూర్, ఝరాసంగం మండలంలోని పాటిపల్లి, కంగ్టి మండలంలోని నాగూర్, కిసాన్ నాయక్ తండాకు చెందిన రైతులకు 1,400 లింగాకర్షక బుట్టలు, 175 లీటర్ల వేపనూనే కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీడీఎస్-కే వీకే సిబ్బంది, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఔటర్‌పై క్వాలిస్ బోల్తా.. ఆరుగురికి గాయాలు

అమీన్‌పూర్, నవంబర్ 13: క్వాలిస్ బోల్తా కొట్టి ఆరుగురికి తీవ్ర గాయాలైన ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుల బంధువుల కథనం ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి శంకర్‌పల్లి మండలంలోని దోబిపేట్ గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు క్వాలిస్‌లో దావత్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా పరిధిలోని సుల్తాన్‌పూర్ ఓఆర్ఆర్‌పై అదుపుతప్పి బోల్తా పడింది. అందులో వివేక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉంది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మగ్గురికి స్వల్ప గాయాయ్యాయి. వీరికి పటాన్‌చెరులోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

నేడు కేంద్రమంత్రి రాక

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 13: ఐఐటీ హైదరాబాద్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఈనెల 14న ఈశాన్య రాష్ట్రాల ప్రాంతీయ అభివృద్ధి విద్యా శాఖ మంత్రి డాక్టర్ సుఖంత మజుందర్ రానున్నారు. ఐఐటీ పరిపాలన విభాగంలో డైరెక్టర్ బీఎస్ మూర్తితో భేటి అయి వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తారు. అక్కడి నుంచి మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్‌రావుతో కలిసి ఐఐటీ ఆవరణలో కల్పనాచావ